తెలుగు దినపత్రిక
ప్రభాత jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 174
పేజీలు : 5
వెల : 4
మల్కాజిగిరి
గురువారం, 25-01-2024

జయభేరి దినపత్రిక, జయభేరి ఛానల్ లో నిఖార్సైన జర్నలిస్టులుగా నిలబడాలను కుంటున్నారా?
ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
email: jayabherinews@gmail.com,
www.jayabheridaily.com
Call me: 9391 544 889



## పక్కా వ్యూహంతో ఉప్పల్ మైదానంలోకి రోహిత్ శర్మ

**జయభేరి, హైదరాబాద్ :**

భారత జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ ఉప్పల్ స్టేడియంలో మీడియాతో మాట్లాడారు. ఇంగ్లాండ్ తో జరిగే టెస్ట్ సిరీస్ లో రాణిస్తాం. అద్భుతమైన ప్రదర్శనతో సిరీస్ కైవసం చేసుకుంటాం. రెండు మాసాలుగా మా ప్లేయర్లు అద్భుతంగా రాణిస్తున్నారు. ఇంగ్లాండ్ జట్టులో బలమైన ఆటగాళ్ళు ఉన్నారు.. తక్కువ అంచనా వేయలేం. పక్కా వ్యూహంతో ఉప్పల్ మైదానంలోకి దిగుతామని అన్నారు. టెస్ట్ సిరీస్ లో అనేక మార్పులు సంతరించుకున్నాయి. 20 ఏళ్ల టెస్ట్ మ్యాచ్ కి... ఇప్పుడు జరుగుతున్న టెస్ట్ మ్యాచ్ లకు చాలా వ్యత్యాసం ఉంది. విరాట్ దూరం అవ్వడం లోటే. జట్టులో స్థానం కోసం యువ ఆటగాళ్లను పరిగణిస్తాం. సీనియర్లకు కూడా తలుపులు ముసుకు పోలేదు. మూడో స్పిన్నర్ గా అక్షర్, కుల దిప్ లలో ఎవరిని అదించాలన్నది తల నొప్పే. పరిస్థితులకు అనుగుణంగా ఎవ్వరినీ అదించిచేది నిర్ణయిస్తాం. సిరాజ్ గత కొంత కాలంగా నిలకడగా రాణిస్తున్నారు... మా జట్టులో ఆయన ఒక కీలక బౌలరని అన్నారు.



# థేమ్స్ నది తరహాలో మూసీనది

**జయభేరి, హైదరాబాద్ :**

లండన్ లోని థేమ్స్ రివర్ ప్రాజెక్టు తరహాలో హైదరాబాద్ లో మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు చేపట్టనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బ్రిటిష్ హై కమిషనర్ అలెక్స్ ఎల్లిస్ తో తన ఆలోచనలను పంచుకున్నారు. ఇటీవల లండన్ పర్యటనలో అక్కడ థేమ్స్ నదిని నిర్వహిస్తున్న తీరు, రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు అభివృద్ధి చేసిన తీరును ప్రత్యేకంగా అధ్యయనం చేసినట్లు చెప్పారు.

అదే మోడల్ లో హైదరాబాద్ లో మూసీనదిని పునరుజ్జీవింపజేసేందుకు చేస్తున్న ప్రణాళికలను, ప్రాజెక్టుకు సంబంధించిన అవుట్ లైన్, థేమ్స్ నది తరహాలో అభివృద్ధి, తదితర అంశాలను ఆయనతో చర్చించారు. ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి ఈరోజు డా. బి. ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం లో బ్రిటిష్ హై కమిషనర్ అలెక్స్ ఎల్లిస్ తో భేటీ అయ్యారు. నదీ తీరాన జరిపే అభివృద్ధి కార్యక్రమాలతో పాటు నదీ సంరక్షణకు అత్యున్నత ప్రాధాన్యమిస్తున్నట్లు, నదీ జలాలను కాపాడడం ఉంచటం, ఎంచుకున్న ప్రాజెక్టు ద్వారా స్థానికులకు ఎక్కువ ప్రయోజనముండే విధంగా ఈ ప్రాజెక్టును అత్యుత్తమంగా తీర్చిదిద్దే విధంగా చర్యలుంటాయని సీఎం అన్నారు. మూసి నది అభివృద్ధిలో పర్యావరణాన్ని కాపాడుతూ, సహజ వనరులకు విఘాతం లేకుండా అభివృద్ధి చేస్తామని సీఎం అన్నారు. నది పరీవాహిక ప్రాంతాన్ని అభివృద్ధి చేపట్టటంలో సీఎం చూపుతున్న దార్శనికతకు, బ్రిటిష్ హై కమిషనర్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో స్కిల్ డెవలప్మెంట్, ఎకో టూరిజంకు తమ సహకారం ఉంటుందని ఎల్లిస్ అన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ సీఎస్ శ్రీమతి శాంతి కుమారి, సీఎం స్పెషల్ సెక్రటరీ శ్రీ అజిత్ రెడ్డి, డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్ ఓవెన్ తదితరులు పాల్గొన్నారు.



## మాదిగల శాతం తగ్గించే కుట్

**జయభేరి, హైదరాబాద్ :**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చట్టసభలో మాదిగల శాతం తగ్గించే కుట్రలకు తెరలేపారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కేసీఆర్ దొరల పాలన చేస్తే.... రేవంత్రెడ్డి పట్వారీ పాలన చేస్తున్నారని మండిపడ్డారు. నియామకాలు పారదర్శకత కంటే... కులతత్వానికే పెద్దపీట వేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సామాజిక సమతుల్య దెబ్బతింటుందని ఆక్షేపించారు. హైరాబాద్ సోమాజిగూడలోని ప్రెస్క్లబ్లో మందకృష్ణ మాదిగ రాష్ట్రంలో జరుగున్న ప్రభుత్వ పాలన తీరుపై పలు విమర్శనాస్త్రాలను సంధించారు. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అంశం సుప్రీం కోర్టులో ఉందని....వర్గీకరణ జరిగే వరకు ప్రభుత్వ నియామకాలు చెప్పట్టవద్దన్నారు. ఇండియా కుటమి నుంచి ఎస్సీ వర్గీకరణకు అనుకూలమని ప్రకటన చేయడంతో పాటు కేంద్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే లేఖ రాసినప్పుడే ఆ పార్టీని మాదిగలు విశ్వసిస్తారని పేర్కొన్నారు.



## మందిరానికి కేజీల కొద్దీ బంగారం విరాళం

**జయభేరి, అయోధ్య :**

దాదాపు 500 ఏళ్ల తరువాత అయోధ్యలో రామయ్య కొలువుతీరాడు. భారతదేశంతో పాటు విదేశాలలోని భక్తులు సైతం చారిత్రాత్మక ఘట్టాన్ని లైవ్ స్ట్రీమింగ్లో వీక్షించారు. దేశ వ్యాప్తంగా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. అయోధ్యలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ట అభిజిత్ లగ్నం ముహూర్తంలో ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా జరిగింది. జన్మభూమిలో రాముడు కొలువు దీరాలని భావించి రోజువారీ కూలీల నంచి కుబేరుల వరకు దేశ విదేశాల్లోని భక్తులు అయోధ్యలో రామ మందిరం నిర్మాణానికి తమ వంతుగా విరాళం ప్రకటించారు. అయోధ్యలో రామ మందిరం నిర్మాణానికి భూరి విరాళం సూరత్కు చెందిన వజ్రాల వ్యాపారి అందించారు. వి దిలీప్ కుమార్ అనే డైమండ్ బిజినెస్ మ్యాన్ కుటుంబం రామయ్యకు తన వంతుగా 101 కేజీల బంగారాన్ని విరాళం ఇచ్చారు. ఆలయంలో నిర్మించిన తలుపులకు బంగారం పూత పూయడం తెలిసిందే. అయితే మార్కెట్లో ఉన్న ధర ఆధారంగా చూస్తే.. వజ్రాల వ్యాపారి దిలీప్ కుమార్ ఫ్యామిలీ రామాలయానికి దాదాపు రూ.68 కోట్లు రామ మందిరం ట్రస్టుకు విరాళం అందించినట్లు

మిగతా 2 లో

## జనవరి 29 పార్లమెంట్ స్థానానికి ఒక రైలు



**జయభేరి, హైదరాబాద్, జనవరి 24:**

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకునేలా బీజేపీ చర్యలు చేపట్టింది. తెలంగాణ ప్రజలకు అయోధ్య రాముడి దర్శనం కల్పించనుంది. గత ఎన్నికల సమయంలో రామ్లల్లా ప్రాణప్రతిష్ట తర్వాత తెలంగాణ భక్తులను అయోధ్య రామ మందిరానికి రైళ్లలో తీసుకువెళ్తామని బీజేపీ హామీ ఇచ్చింది. ఈ మేరకు మేరకు ప్రత్యేక ఆస్తా రైళ్ల షెడ్యూల్ను ప్రకటించింది. రాష్ట్రంలోని 17 పార్లమెంటు నియోజకవర్గాల వారీగా ఒక్కో అసెంబ్లీ

మిగతా 2 లో



## లోక్సభ ఎన్నికల్లో పశ్చిమ బెంగాల్లో టీఎంసీ ఒంటరిగా పోటీ

**బాంబు పేల్చిన మమతా బెనర్జీ**

**అప్రమత్తమైన కాంగ్రెస్.. మమతా లేకుండా కూటమిని ఊహించలెం: రాహుల్**

**జయభేరి, న్యూ ఢిల్లీ, జనవరి 24:**

రానున్న లోక్సభ ఎన్నికల్లో పశ్చిమ బెంగాల్లో టీఎంసీ ఒంటరిగా పోటీ చేస్తుందని బెంగాల్ సీఎం మమతా బెనర్జీ బాంబు పేల్చడంతో కాంగ్రెస్ అప్రమత్తమైంది. మమతా బెనర్జీ లేకుండా కూటమిని ఊహించలేమని ఆ పార్టీ స్పష్టం చేసింది. దీదీతో పొత్తు చర్చలు కొనసాగుతున్నాయని పేర్కొంది. ఇక అంతకుముందు రాహుల్ గాంధీ సైతం మమతా బెనర్జీ తనకు అత్యంత సన్నిహితురాలని లోక్సభ ఎన్నికల్లో బెంగాల్లో టీఎంసీతో కలిసి

మిగతా 2 లో

## పార్టీ మారడం లేదు కేసీఆర్ తోనే వుంటాం

**బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు**



**జయభేరి, హైదరాబాద్ :**

ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్ రెడ్డి, సునీత లక్ష్మా రెడ్డి, గూడెం మహిపాల్ రెడ్డి, మాణిక్ రావు బుధవారం తెలంగాణ భవన్ లో మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్యే సునీత లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ హామీల పై కాంగ్రెస్ కప్పదాటు వైఖరి ప్రదర్శిస్తోంది. చాలా అంశాల్లో ప్రభుత్వానికి స్పష్టత లేదని అన్నారు. .ఈ ప్రెస్ మీట్ వేదిక నుంచే మెదక్ పార్లమెంట్ సమీక్ష ముగిశాక ప్రభుత్వ విధానాల మీద ప్రశ్నించా. మహాలక్ష్మి, యువ వికాసం గ్యారంటీలు ఎప్పట్నించి అమలు చేస్తున్నారో చెప్పాలి. నా నియోజక వర్గం లో ప్రొటో కాల్ వివాదాల పై ఆ రోజే చెప్పా. ఇదే అంశం పై ఐజీ శివధర్ రెడ్డి ని సీఎం రేవంత్ రెడ్డి ని కలిశామ్. మేము పార్టీ మారే ప్రసక్తి లేదు. ప్రజలలో కొందరు గందరగోళం సృష్టిస్తున్నారు. అప్రతిష్ట పాలు చేసే ప్రయత్నం చేస్తున్నారు. మా అధిష్టానానికి మా మీద సంపూర్ణ విశ్వాసం ఉంది. కేసీఆర్ వెంటే ఉంటాం. మెదక్ గులాబీ జెండాకు పుట్టినిల్లని అన్నారు. కేసీఆర్ సారథ్యం లో మెదక్ పార్లమెంటు నియోజక వర్గాన్ని గెలుచుకుంటాం. మా మీద దుష్ప్రచారం కొనసాగిస్తే పరువు నష్టం దావాలకు

మిగతా 2 లో



## చెత్తకుప్పలో అప్పుడే పుట్టిన ఓ మగ శిశువు

- గ్రహణ మొర్రి ఉండడం వల్ల పడవేశారా..?
- అక్రమ సంబంధం నేపథ్యంలో పుట్టిన బాబు అని పడేసి వెల్లారా..?

**జయభేరి, నల్లగొండ :**

కొండమల్లేపల్లి మండల కేంద్రంలో వాసవి బజారులో అప్పుడే పుట్టిన ఓ మగ శిశువును గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి వేళలో చెత్తకుప్పలో పడేసి వెల్లారు. బుధవారం ఉదయం అటు వైపు వెళ్లిన స్థానికులకు ఆ పసిబాలుడు కొట్టుమిట్టాడుతున్న విషయాన్ని వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. స్థానికులు, పోలీసులు సహకారంతో దేవరకొండ ప్రభుత్వాసుపత్రికి అంబులెన్సు లో తరలించారు. ఆసుపత్రిలో ఐసీయులో చికిత్స నిర్వహిస్తున్నారు. సమాచారం తెలుసుకున్న ఐసీడిఎస్ అధికారులు ఆసుపత్రికి వస్తున్నారు. ఆ పసికందుకు ముక్కు భాగంలో గ్రహణ మొర్రి ఉండడం వల్ల పడవేశారా..? లేక ఎవరైనా అక్రమ సంబంధం నేపథ్యంలో పుట్టిన బాబు అనే విధంగా స్థానికులు అనుమానిస్తున్నారు.






## ఇజ్రాయెల్ వైఖరి.. ప్రపంచ శాంతికి ముప్పు

**నెతన్యాహు తన వైఖరి మార్చుకోవాలి.. ఐక్యరాజ్యసమితి**

**జయభేరి, న్యూ ఢిల్లీ, జనవరి 24:**

స్వతంత్ర పాలస్తీనా దేశం ఏర్పాటును ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు వ్యతిరేకించడాన్ని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ తప్పుబట్టారు. నెతన్యాహు వైఖరి ప్రపంచ శాంతికి ముప్పు అని వ్యాఖ్యానించారు. నెతన్యాహు తన వైఖరి మార్చుకోకపోతే.. ప్రపంచ శాంతికి సవాల్ విసురుతున్న ఇరు దేశాల వివాదం సుదీర్ఘకాలం కొనసాగే ప్రమాదం

మిగతా 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## బంగారం విరాళం

తెలుస్తోంది. రామయ్య గుడి నిర్మాణానికి వచ్చిన భారీ విరాళం ఇదే. అయోధ్య రామ మందిర నిర్మాణానికి రెండో అతిపెద్ద విరాళాన్ని ఆధ్యాత్మిక గురువు మొరారీ బాపు అందించారు. రామ మందిరం కోసం మొరారీ బాపు రూ. 11.3 కోట్లను అందించారు. అమెరికా, బ్రిటన్, కెనడాలోని తన అనుచరుల విరాళాల ద్వారా నిధులు 8 కోట్లు రూపాయలు జమకూర్చినట్లు సమాచారం. సూరత్ కు చెందిన మరో వజ్రాల వ్యాపారి గోవింద్ భాయ్ ఢోలాకియా రూ.11 కోట్లు విరాళం ఇచ్చారు. శ్రీ రామకృష్ణ ఎక్స్పోర్ట్స్ వ్యవస్థాపకుడే ఈ ఢోలాకియా. యూపీకి చెందిన ఒక వ్యక్తి రామాలయం నిర్మాణానికి అప్పుడు చేశాడు. అయోధ్యలో రామ జన్మభూమిలో కొలువు తీరనున్నడంతో ఆ వ్యక్తి కోటి రూపాయల విరాళం ఇవ్వాలని నిర్ణయించుకున్నాడు. అందుకోసం 16 ఎకరాల పొలాన్ని అమ్మేయగా రూ.85 లక్షలు వచ్చింది. మిగతా 15 లక్షలను అప్పుగా తీసుకొచ్చి మరీ మొత్తం రూ.1కోటి విరాళం అందించినట్లు సమాచారం.

## జనవరి 29.. ఒక రైలు

సెగ్మెంట్ నుంచి 200 మందికి అయోధ్య రాముడి దర్శనం కల్పించేలా బీజేపీ చర్యలు తీసుకుంటోంది. ప్రత్యేక రైలులో మొత్తం 20 బోగీలు ఉంటాయని, ఒక్కో ట్రైన్లో 14 వందల మందికి ప్రయాణించే అవకాశం ఉంటుంది. అయోధ్యకు వెళ్లి వచ్చేందుకు 5 రోజుల సమయం పడుతుంది. మొదటగా సికింద్రాబాద్ లోక్సభ నియోజకవర్గం ప్రయాణికులు వెళ్లే రైలు జనవరి 29 వ తేదీన బయలుదేరనుంది. జనవరి 30న వరంగల్ లోక్సభ నియోజకవర్గం ప్రయాణికుల రైలు అయోధ్యకు బయల్దేరనుంది. అలాగే జనవరి 31న హైదరాబాద్ ప్రయాణికుల రైలు, ఫిబ్రవరి 1న కరీంనగర్, ఫిబ్రవరి 2న మల్కాజ్గిరి, ఫిబ్రవరి 3న ఖమ్మం, ఫిబ్రవరి 5న చేవెళ్ల, ఫిబ్రవరి 6న పెద్దపల్లి, ఫిబ్రవరి 7 నిజామాబాద్, ఫిబ్రవరి 8న అదిలాబాద్, ఫిబ్రవరి 9న మహబూబ్నగర్, ఫిబ్రవరి 10 మహబూబ్బాద్, ఫిబ్రవరి 11న మెదక్, ఫిబ్రవరి 12న భువనగిరి, ఫిబ్రవరి 13న నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 14న నల్లగొండ, ఫిబ్రవరి 15న జహీరాబాద్ ప్రయాణికుల రైళ్లు బయలుదేరుతాయిసికింద్రాబాద్, నిజామాబాద్, జహీరాబాద్, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, మల్కాజ్ గిరి, మెదక్ పార్లమెంట్ నియోజక వర్గాల ప్రయాణీకుల రైళ్లు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి బయలుదేరతాయి. అలాగే నల్లగొండ, వరంగల్, మహబూబ్ బాద్, ఖమ్మం, పెద్దపల్లి, కరీంనగర్, పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గాల ప్రయాణికుల రైళ్లు కాజీపేట రైల్వే స్టేషన్ నుంచి బయలుదేరుతాయని బీజేపీ నేతలు తెలిపారు.అంగరంగవైభవంగా ప్రాణప్రతిష్ఠాపనా మహోత్సవం పూర్తైన తర్వాత ఈ రోజు నుంచి అయోధ్య బాలరాముడు సామాన్య భక్తులకు దర్శనమిస్తున్నారు. సోమవారం వీఐపీల రాకతో సామాన్యులను అయోధ్యలోకి అనుమతించని భద్రతా బలగాలు నిన్న రాత్రి నుంచి సామాన్య భక్తులకూ అవకాశమిచ్చాయి. ప్రాణ ప్రతిష్ఠ పూర్తైన తర్వాత జరిగే ప్రభాత కాల దర్శనం కావటంతో భక్తులు వేల సంఖ్యలో అయోధ్య రాముడి ఆలయానికి చేరుకున్నారు. అర్ధరాత్రి నుంచి ప్రధాన ద్వారం వద్ద వేలాదిగా రామ భక్తులు దర్శనం కోసం నిలబడ్డారు. స్వామివారి దర్శనానికి టికెట్లు లేకపోవటం..ఐదువందల ఏళ్ల తర్వాత రాముడికి గుడి కట్టి భక్తులకు దర్శన అవకాశం కల్పించటంతో తీర్థక్షేత్ర ట్రస్ట్ కూడా ఊహించని స్థాయిలో అయోధ్యకు భక్తులు చేరుకున్నారు. వసతి సౌకర్యాలు గదులు ఏ మాత్రం సరిపోకపోడం లేదు. ప్రస్తుతం ఉన్న రద్దీ తగ్గాలంటే 40గంటలు పట్టే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. రామయ్య దర్శించుకునేందుకు భక్తులు సహకరించాలని, కాస్త సమయమనం ప్రదర్శించాలని ఆలయ అధికారులు కోరుతున్నారు.

## కేసీఆర్ తోనే వుంటాం

వెనుకాడం. మాకు రాజకీయ విలువలు ఉన్నాయి. ప్రోటోకాల్ ఉల్లంఘనల పై ప్రభుత్వం తో పోరాడుతూనే ఉంటాం. ప్రతిపక్ష స్థానాన్ని బలంగా పోషిస్తాం. అపనిందలు మోయాల్సి రావడం బాధాకరం. సమస్యల పరిష్కారం కోసం సీఎం ను కలిస్తే తప్పేమిటని ప్రశ్నించారు. ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గం సమస్యల పై సీఎం రేవంత్ ను కలిశాము. సీఎం రేవంత్ కాంగ్రెస్ ముఖ్యమంత్రి కాదు కదా . సీఎం ను కలిసినంత మాత్రాన మేమేదో పార్టీ మారుతున్నట్టు దుష్ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ ఓ ఎండ్రికాయల పార్టీ. అందులో ఎవరు చేరుతారు ? మెదక్ ఉద్యమాల గడ్డ ..ఉద్యమం లో కేసీఆర్ తో ఉన్నాం .ఇక ముందు కూడా ఉంటామని అన్నారు. కాంగ్రెస్ వాళ్ళే ఈ దుష్ప్రచారం చేస్తున్నారు. నేను ప్రధానిని కూడా కలిశాను బీజేపీ లో చేరుతున్నట్టా .మంత్రులను కూడా సమస్యల పై కలుస్తున్నా. కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీల అమలు పై ప్రభుత్వం దృష్టి సారించాలి. మెదక్ పార్లమెంటు పై ఎగిరేది గులాబీ జెండా. నేను రాజకీయాల్లో ఉన్నన్నీ రోజులు బీ ఆర్ ఎస్ లోనే ఉంటాను. ప్రజల కోసం పోరాడే పార్టీ బీ ఆర్ ఎస్. దుష్ప్రచారాన్ని సహించేది లేదు .ఎండగడుతామని అన్నారు.కోమటి రెడ్డి రైతు బంధు రాదనే వారిని చెప్పుతో కొట్టాలి అంటున్నారు. ఇదేనా సంస్కారం. ముందు రైతుబంధు సాయం వేయండి ,రైతు రుణ మాఫీ చేయండి. ఎన్నికల కోడ్ రాకముందే హామీలు నెరవేర్చండి. మా మీద అధిష్టానానికి నమ్మకం ఉంది. బీ ఆర్ ఎస్ ను బొంద పెడతా అన్న రేవంత్ వ్యాఖ్యలు ఆయన విజ్ఞత కే వదిలేస్తున్నానని అన్నారు. .బీ ఆర్ ఎస్ ను బొంద పెట్టే వాళ్ళు ఎవరూ లేరు. నా నియోజక వర్గం లో ఈ రోజు మంత్రి పర్యటిస్తుంటే నాకు సమాచారం లేదు. ప్రొటో కాల్ ఉల్లంఘనలు జరుగుతున్నాయి. నాకు అదనపు భద్రత కూడా రావాలని అన్నారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సమస్యల పై ఎస్పీ ని కలెక్టర్ ఇదివరకే కలిశాము. వాటికి కొనసాగింపుగానే శివధర్ రెడ్డి ని సీఎం రేవంత్ ను కలిశాం. నేను బతికున్నంత కాలం బీ ఆర్ ఎస్ ను వీడను. పార్టీ మారుతున్నట్టు వస్తున్న వార్తలు ఖండిస్తున్నా. రేవంత్ మోడీ ని కలిస్తే బీజేపీ లో చేరినట్టా ..కేసీఆర్ నాకు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారు ..ఆయన్ను వీడను. కేసీఆర్ ను మళ్ళీ ముఖ్యమంత్రి చేసుకుంటాం. అభివృద్ధి ,సంక్షేమం కేసీఆర్ హయం లో జోడెడ్ల లా సాగింది. నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి మా రాజకీయాలకు సంబంధం లేదని అన్నారు.

## ఇజ్రాయెల్ వైఖరి..

ఉందన్నారు. చాలాచోట్ల తీవ్రవాద సంస్థలు పుట్టుకు రావొచ్చని వ్యాఖ్యానించారు.ఐక్య రాజ్యసమితి భద్రతామండలి సమావేశంలో గుటెరస్ ఈ వ్యాఖ్యలు చేశారు. 'పాలస్తీనా ప్రజల స్వతంత్ర దేశ ఏర్పాటు హక్కును ప్రతి ఒక్కరూ గుర్తించాల్సిందే. రెండు దేశాల ఏర్పాటు పరిష్కారాన్ని ఎవరు అంగీకరించకపోయినా ఆ నిర్ణయాన్ని తిరస్కరించాల్సిందే. ఎలాంటి స్వతంత్రం, హక్కులు, గౌరవం లేకుండా అంతమంది పాలస్తీనా ప్రజలు ఒక ప్రాంతంలో ఉండటం అసలు ఊహించలేం' అని గుటెరస్ అన్నారు.సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న హమాస్ మిలిటెంట్లుఇజ్రాయెల్ సేనల ఘర్షణలు ప్రాంతీయంగా అల్లకల్లోలానికి దారితీస్తాయనే అంచనాలు నిజమవుతున్నాయని గుటెరస్ ఆందోళన వ్యక్తంచేశారు. అందుకు ఇటీవల లెబనాన్, యెమెన్, సిరియా, ఇరాక్, పాకిస్థాన్ దేశాల్లో జరిగిన దాడులను ఆయన ఉదహరించారు. ఇరు పక్షాలు వెంటనే కాల్పుల విరమణ పాటించాలని సూచించారు.అయితే, గుటెరస్ కాల్పుల విరమణ పిలుపును ఐరాసలోని ఇజ్రాయెల్ రాయబారి గిలద్ ఎర్డన్ తిరస్కరించారు. 2023 అక్టోబర్ 7న తమపై అత్యంత క్రూరంగా దాడి చేసిన హమాస్పై పోరాటం కొనసాగుతుందని తేల్చి చెప్పారు. ఏమాత్రం వెనక్కి తగ్గినా హమాస్ మిలిటెంట్లు మరింత రెచ్చిపోయి దాడులకు తెగబడతారన్నారు. ఈ వివాదానికి మూలం ఇరాన్లోనే ఉందని, హమాస్, హెజ్బొల్లా, హౌతీలకు ఆ దేశమే ఆయుధాలు సరఫరా చేస్తోందని ఆరోపించారు.

## టీఎంసీ ఒంటరిగా పోటీ

పోటీ చేస్తామని, ఈ దిశగా పొత్తు చర్చలు సాగుతున్నాయని అన్నారు.అయితే బెంగాల్లో కాంగ్రెస్ దీదీ సహకారం లేకుండా స్వతంత్రంగా పోటీ చేయాలని కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయి. అవకాశవాది అయిన మమతా బెనర్జీ పార్టీతో కలిసేది లేదని ఆయన వ్యాఖ్యానించారు. అధిర్ రంజన్ వ్యాఖ్యలను మీడియా ప్రస్తావించగా వాటిని పట్టించుకోబోమని అన్నారు. ఇక కాంగ్రెస్ పార్టీకి తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ గట్టి షాక్ ఇచ్చారు. వచ్చే లోక్సభ ఎన్నికల్లో పశ్చిమ బెంగాల్లో ఒంటరిగానే పోటీ చేయనున్నట్లు తాజాగా ప్రకటించారు.గాల్లో సీట్ల సర్దుబాటుపై కాంగ్రెస్తో ఎలాంటి చర్చలూ జరపలేదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో బీజేపీని ఒంటరిగానే ఎదుర్కొంటామని చెప్పారు. ఫలితాల తర్వాతే పొత్తులపై తుది నిర్ణయం ఉంటుందని దీదీ వెల్లడించారు.మరోవైపు రాహుల్ యాత్ర పై కూడా దీదీ స్పందించారు. ఇండియా కూటమిలో ఉన్నప్పటికీ రాహుల్ యాత్రపై మాకు ఎలాంటి సమాచారం లేదని తెలిపారు. రాష్ట్రం మీదుగా రాహుల్ యాత్ర సాగనుంది.. అయినా మాకు సమాచారం ఇవ్వలేదు అని దీదీ కాంగ్రెస్పై అసంతృప్తి వ్యక్తం చేశారు.

# బిజెపి కట్టు బానిస మందకృష్ణ మాదిగ

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తే సహించెడి లేదు**

**టిఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పోకల కిరణ్ మాదిగ హెచ్చరిక**



✍ జయభేరి, హైదరాబాద్ జనవరి 24

బిజెపి కట్టు బానిసగా మారిన మందకృష్ణ మాదిగ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తే సహించెడి లేదని టిఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పోకల కిరణ్ మాదిగ హెచ్చరించారు.బుధవారం బర్కత్ పుర లోని సామాజిక భవన్లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఏబిసిడి వర్గీకరణ పేరుతో వివిధ రాజకీయ పార్టీలను, అనేక సామాజిక వర్గాల వారిని మాదిగ జాతి బిడ్డలను అడ్డం పెట్టుకొని మందకృష్ణ మాదిగ బ్లాక్ మెయిల్ చేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అదేవిధంగా 30 సంవత్సరాలుగా మాదిగ జాతిని అధికారానికి భవిష్యత్తు అవకాశాలకు దూరం చేసిన ద్రోహి అని మండిపడ్డారు.ప్రతి ఎలక్షన్ రాగానే బిజెపికి కట్టు బానిసలా పని చేసే మందకృష్ణ మాదిగ సామాజిక న్యాయం గురించి మరియు మాదిగలకు జరిగే అన్యాయాల గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని గుర్తు చేశారు.అదేవిధంగా మాదిగ జాతి పట్ల ఏ మాత్రం ప్రేమ చిత్తశుద్ధి ఉంటే తాను పెట్టిన పార్టీ ద్వారా మాదిగ జాతికి అవకాశాలు కల్పించి రాజకీయంగా సామాజిక న్యాయం చేయవచ్చు కదా? కానీ తనను మాదిగలు నమ్మరు అనే విషయాన్ని పసిగట్టిన మందకృష్ణ ప్రతి ఎలక్షన్ రాగానే కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేస్తూ బ్లాక్ మెయిల్ చేస్తూ తన వ్యక్తిగత ఎదుగుదల కోసం జాతిని వాడుకుంటున్నారనే విషయాన్ని గుర్తు చేశారు.కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఏజెంట్ లా పనిచేసిన కృష్ణమాదిగను కాదని అక్కడ ఉన్న మాదిగలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారన్నారు.ఈ మధ్యకాలంలో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి బానిసల పని చేసినటువంటి మందకృష్ణ మాదిగకి బుద్ధి చెబుతూ మాదిగలంతా కాంగ్రెస్ వైపు నిలబడి కాంగ్రెస్ను అధికారంలోకి తెచ్చిన విషయం అందర్కికి తెలుసునన్నారు. కేవలం తెలుగు రాష్ట్రాల్లో అడ్రస్ లేనటువంటి బిజెపి పార్టీని అడ్డం పెట్టుకుని మాదిగల బిడ్డల భవిష్యత్తును సర్వనాశనం చేస్తూ పైగా కాంగ్రెస్ పార్టీని రేవంత్ రెడ్డిని విమర్శిస్తూ సలహాలు ఇచ్చే నైతిక హక్కు మందకృష్ణకి లేదని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం మాదిగల పక్షాన కష్టపడి తెలంగాణలో అధికారంలోకి తెచ్చిన మేము ఈ ప్రభుత్వంలో మాదికులకు ఏ విధంగా న్యాయం జరగాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారి ప్రభుత్వానికి సలహాలు గాని సూచనలు గాని ఇవ్వడానికి మేమున్నామని పోకల కిరణ్ గుర్తు చేశారు. నీకు చేతనైతే బిజెపి పార్టీ ద్వారా మాదిగలకు కేంద్ర ప్రభుత్వంలో తెలుగు రాష్ట్రాల నుండి బిజెపిలో ఉన్న నీతో సహా మాదిగ జాతి నాయకులకు రాజ్యసభ ఇప్పించి కేంద్ర మంత్రిని చేయాలని..అదేవిధంగా రాబోయే పార్లమెంట్ ఎలక్షన్ లో అత్యధిక పార్లమెంట్ స్థానాల్లో మాదిగలకు అధిక సీట్లు ఇప్పించే దమ్ము మందకృష్ణకు ఉన్నదా? సవాల్ చేశారు. అంతేకానీ మాదిగల పట్ల ఎంతో చిత్తశుద్ధి కలిగిన రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, కొప్పుల రాజు లాంటి సామాజిక స్పృహ కలిగిన నాయకులను విమర్శిస్తే టిఎంఆర్పిఎస్ తెలంగాణ మాదిగలు సహించరని నీ బ్లాక్మెయిలింగ్ రాజకీయాలు మానుకోకపోతే మాదిగల ఆగ్రహాన్ని గురికాక తప్పదని హెచ్చరించారు.ఇంకా నీ బ్లాక్ మెయిల్ ఉద్యమాలకు మాదిగలు స్పందించి వినే పరిస్థితిలో లేరనే విషయం కర్ణాటక తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో తేటతెల్లమైంది అనే విషయాన్ని గుర్తుంచుకోవాలని తెలిపారు.

వంద రోజుల్లో వర్గీకరణ చేస్తానన్న బిజెపిని నేటికీ అడగలేక బిజెపి ఓట్ల యంత్రంగా భ్రమలో పనిచేసే నీకు కాంగ్రెస్ పార్టీని అడిగే అర్హత లేదన్నారు.సామాజిక న్యాయం అంటే 30సంవత్సరాలుగా మాదిగ జాతిని అడ్డం పెట్టుకుని ఏబిసిడి వర్గీకరణ పేరుతో రాత్రులనగా పగలనకా భార్యా పిల్లలను వదిలేసి శ్రమించిన ఏ ఒక్క కార్యకర్తను కనీసం హాస్పటల్లో పడుకుంటే పరామర్శించలేని నీకు సామాజిక న్యాయం గురించి మాట్లాడే అర్హత ఉన్నదా ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు.

30 సంవత్సరాలుగా మాదిగ జాతి కోసం నిరంతరం శ్రమించి అనేక కేసులు జైలు జీవితం అనుభవించి త్యాగాలు చేసిన కార్యకర్తలకు నేటికీ భార్య పిల్లలకు పట్టెడు అన్నం పెట్టుకోలేని స్థితికి దిగజారితే మీరు మాత్రం కోట్ల రూపాయలు బ్లాక్మెయిలింగ్ ద్వారా సంపాదిస్తుంది నిజం కాదా దీనిని సామాజిక న్యాయం అనవచ్చా నీకు నిజంగా చీము నెత్తురు ఉంటే నీలో మా మాదిగ జాతి నెత్తురు ప్రవహిస్తే వెంటనే మాదిగల క్షమాపణ చెప్పి బిజెపి కార్యకర్తగా ప్రశ్నిస్తే మేము స్వాగతిస్తాం కానీ మాదిగలను అడ్డం పెట్టుకొని పార్టీలకతీతంగా మాదిగల తరలిరావాలని పిలుపునిస్తూ వచ్చిన మాదిగలన అవమానిస్తూ బిజెపి ఏజెంట్గా ఓట్ల బేరానికి దిగడాన్ని ఎప్పటికీ సహించమని విషయాన్ని గుర్తు చేసారు. కాంగ్రెస్ పార్టీ 6గ్యారెంటీలను అమలు చేసే విషయంలో చిత్తశుద్ధితో ఉందనే విషయాన్ని ప్రజలు విశ్వసిస్తున్నారు. నీ విశ్వాసంతో ఎవరికి పనిలేదు కాంగ్రెస్ ప్రభుత్వం పై ఈగ వాలిన సహించమని హెచ్చరిస్తున్నాము నిజంగా నీకు బీసీలమైన ప్రేమ ఉన్న వ్యక్తి అయితే బండి సంజయ్ పదవిని అర్థాంతరంగా ఊడబీకి నీ మిత్రుడు నీ సోదరుడు కిషన్ రెడ్డి రాష్ట్ర అధ్యక్ష పదవి ఇచ్చినప్పుడు నీ సామాజిక న్యాయ సూక్తి ఎక్కడ మర్చిపోయావని ప్రశ్నించారు. దళిత ముఖ్యమంత్రి నినాదాలు చంపేసి బీసీ ముఖ్యమంత్రి నాదం ఎత్తుకున్న నీకు దళితుల పక్షాన మాట్లాడి నైతిక అర్హత ఉందా అని ప్రశ్నిస్తున్నామన్నారు. మతోన్మాద బిజెపి కంటే బీఎస్పీ మాదిగలను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటిస్తే నీవు మద్దతు మాదిగల ముఖ్యమంత్రి అభ్యర్థికి కి ఎందుకు తెలపలేదని మాదిగల పక్షపాతిగా మాట్లాడే మీకు ఈ సూక్తి ఎందుకు గుర్తుకు రాలేదని ప్రశ్నించారు. ఎందుకంటే బిఎస్పి ఏ బి సి డి వర్గీకరణ గురించి మాట్లాడలేదని చెప్తావేమో అదే బిజెపి వంద రోజుల్లో వర్గీకరణ చేస్తామని 10 సంవత్సరాలు మోసం చేసిన బీజేపీని మాత్రం ప్రశ్నించడానికి గుర్తుకు రాదేమో దయచేసి నీ బ్లాక్ మెయిలింగ్ రాజకీయాలు మాదిగల ముందు ప్లే చేయడానికి ప్రయత్నం చేయకు మాదిగ జాతిని ప్రశాంతంగా తమ జాతికి ప్రభుత్వాలు కల్పించే ప్రయోజనాలను అవకాశాలను అందుకొని మా భవిష్యత్తు బిడ్డలను ఉన్నత చదువుల వైపు పోయే విధంగా బ్రతకనివ్వండి నీ మాయమాటలతో మాదిగ బిడ్డల భవిష్యత్తుని నీ బ్లాక్ మెయిల్ ఉద్యమాలతో నాశనం చేయొద్దని హెచ్చరించారు.

ఇంకా లోతుగా చర్చిద్దాం అని నువ్వు అనుకుంటే బహిరంగంగా మాదిగలకు నువ్వు చేసిన మేలు గురించి కీడు గురించి వివరించడానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాదిగ యువసేన రాష్ట్ర అధ్యక్షుడిగా అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించిన వ్యక్తిగా మాదిగ జాతికి మీరు చేసినటువంటి ద్రోహం గురించి వివరించడానికి నేను కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పై మీరు మాట్లాడాలని ప్రయత్నిస్తే సహించబోమని హెచ్చరిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు కావడానికి ఈ రాష్ట్రంలో ఉన్న దళితుల శ్రమతో పాటు మాదిగల శ్రమ కూడా ఉందనే విషయాన్ని మందకృష్ణ మాదిగ మర్చిపోవద్దన్నారు.

# టీఎస్పీఎస్సీ ఛైర్మన్ గా మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి?

✍ జయభేరి, హైదరాబాద్, జనవరి 24 :



తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నియామకానికి ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానించింది. ఛైర్మన్ పదవి కోసం 50 మంది, సభ్యుల కోసం 321 మంది దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి న్యాయశాఖ కార్యదర్శి తిరుపతి, సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శి నిర్మలతో కూడిన స్క్రీనింగ్ కమిటీ దరఖాస్తులను పరిశీలించింది. టీఎస్పీఎస్సీ ఛైర్మన్గా విశ్రాంత ఐపీఎస్ అధికారి మాజీ డీజీపీ మహేందర్రెడ్డి నియామకం అయ్యే అవకాశం ఉంది. ఛైర్మన్ పదవి కోసం మాజీ డీజీపీ మహేందర్రెడ్డితో పాటు మరో ఇద్దరి పేర్లను స్క్రీనింగ్ కమిటీ పరిశీలించింది. అయితే తెలంగాణకు చెందిన మహేందర్ రెడ్డికే ఎక్కువ అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. పరీక్షలను పారదర్శకంగా, కట్టుదిట్టంగా నిర్వహించే వ్యక్తికే బాధ్యతలు అప్పగించాలని సీఎం రేవంత్రెడ్డి భావిస్తున్నారు. ఛైర్మన్ పదవి కోసం 50మంది.. సభ్యుల కోసం 321 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఛైర్మన్ నియామకం కోసం సీఎస్ శాంతి కుమారి, న్యాయశాఖ కార్యదర్శి, సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శితో కూడిన స్క్రీనింగ్ కమిటీ సమావేశమై దరఖాస్తుల్ని పరిశీలించారు. ఛైర్మన్ పదవి కోసం మహేందర్ రెడ్డితో పాటు ఓ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి.. మరో రెండు నెలలలో పదవి విరమణ చేయనున్న ఐఏఎస్ అధికారి పేర్లను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది.అసెంబ్లీ ఎన్నికల ముందు తాము అధికారంలోకి వస్తే యూపీఎస్సీ తరహాలో టిఎస్పీఎస్సీ ప్రక్షాళన చేస్తామని.. విద్యార్థులకు, నిరుద్యోగులకు రేవంత్ రెడ్డి హామీనిచ్చారు. దీంతో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే టిఎస్పీఎస్సీపై సీఎం రేవంత్ ప్రత్యేక దృష్టి పెట్టారు. టిఎస్పీఎస్సీలో ప్రతీ పరీక్ష పారదర్శకంగా నిర్వహించాలని భావిస్తున్నారు. ఇందులో భాగంగా ఛైర్మన్గా ఎవర్ని నియమిస్తారన్నది ఆసక్తికరంగా మారింది. టీఎస్పీఎస్సీ ఛైర్మన్ బాధ్యతలను విశ్రాంత ఐపీఎస్కు అప్పగించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఛైర్మన్ పదవి కోసం మహేందర్రెడ్డితో పాటు ఓ విశ్రాంత అధికారి, త్వరలో రిటైర్ అవనున్న మరో ఐపీఎస్ అధికారి పేర్లను ఎంపిక చేసినట్లు సమాచారం. వీరిలో మహేందర్రెడ్డి ఒక్కరే తెలంగాణకు చెందిన వ్యక్తి కావడంతో...ఆయననే ఎంపిక చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. టీఎస్పీఎస్సీ ఛైర్మన్ నియామక ఫైలును... గవర్నర్ తమిళిసై ఆమోదం కోసం ప్రభుత్వం పంపినట్లు తెలుస్తోంది.గత ప్రభుత్వ హయాంలో ప్రశ్నాపత్రాలు లీక్ కావడం, పరీక్షల నిర్వహణలో బోర్డు విమర్శల పాలయింది. పరీక్షపేపర్ లీకులో బోర్డులో పని చేసే ఉద్యోగులే ఉండటం రాజకీయ దుమారం రేపింది. మళ్లీ ఇలాంటి ఘటనలు జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. నిబంధనల ప్రకారం బోర్డులో ఛైర్మన్, 10 మంది సభ్యులు ఉండాలి. ప్రస్తుతం ఇద్దరు సభ్యులు మాత్రమే ఉన్నారు. ఛైర్మన్ పదవితో పాటు 8 మంది సభ్యుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇద్దరు సభ్యులను పరిగణనలోకి తీసుకుంటే ఛైర్మన్తో పాటు తొమ్మిది మంది సభ్యుల్ని ప్రభుత్వం నియమించాల్సి ఉంది. బోర్డులో కీలకమైన కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ పోస్టు కూడా ఖాళీగా ఉంది. నిబంధనల ప్రకారం ఇతర రాష్ట్రాలకు చెందిన, తెలంగాణ ఐఏఎస్ ను ఈ పోస్టులో నియమించాల్సి ఉంటుంది. గతంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ గా పని చేసిన ఐఏఎస్ అధికారి సంతోష్...జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్గా నియమితులయ్యారు. అప్పటి నుంచి ఈ పోస్టు ఖాళీగా ఉంది.కొత్త బోర్డు సభ్యులను నియమించిన తర్వాత పోటీ పరీక్షలు నిర్వహించాలని సర్కార్ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. టీఎస్పీఎస్సీని పూర్తిగా ప్రక్షాళన చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. ఇతర రాష్ట్రాల పబ్లిక్ సర్వీసు కమిషన్ అనుసరిస్తున్న విధివిధానాలను అధ్యయనం చేసేందుకు ఉన్నతాధికారుల కమిటీని ఏర్పాటు చేశారు. కేరళ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మెరుగైన విధానాలను కమిటీ అధ్యయనం చేసింది. కొన్ని రాష్ట్రాల పబ్లిక్ సర్వీసు కమిషన్ల పనితీరును పరిశీలించనుంది. తర్వాత అధ్యయన నివేదిక సభ్యులు ప్రభుత్వానికి అందజేయనున్నారు. కమిషన్లో పలు మార్పులు జరిగే అవకాశంద ఉంది. యూపీఎస్సీ ఛైర్మన్ను కలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి...పోటీ పరీక్షల నిర్వహణ పారదర్శకంగా నిర్వహించేందుకు సలహాలను కోరారు. కొత్త బోర్డు నియమించిన వెంటనే ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేసే అవకాశం ఉంది. గ్రూప్2 పరీక్షలతో ఇప్పటి వరకు పరీక్షల తేదీలు ప్రకటించని నోటిఫికేషన్లకు షెడ్యూలు ప్రకటించనుంది.

## లోక్సభ ఎన్నికల షెడ్యూల్ వచ్చేలోపు డీఎస్సీ

✍ జయభేరి, హైదరాబాద్ :

తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించి ముందడుగు పడింది. లోక్సభ ఎన్నికల షెడ్యూల్ వచ్చేలోపు డీఎస్సీ అనుబంధ నోటిఫికేషన్ విడుదల చేసేందుకు విద్యాశాఖ కసరత్తు చేస్తోంది. ఈ సంవత్సరం మొత్తం 3,800 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు పదవీ విరమణ చేయనున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి వీరంతా 2021లోనే పదవీ విరమణ చేయాల్సి ఉండగా.. అప్పటి కేసీఆర్ ప్రభుత్వం రిటైర్మెంట్ వయసును మూడేళ్లు పెంచిన నేపథ్యంలో ఇప్పటి వరకు పనిచేస్తున్నారు. మార్చి నెలాఖరు నుంచి పదవీ విరమణలు ప్రారంభం కానున్నాయి. కొత్తగా ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాల్సి ఉండటంతో పాఠశాల విద్యాశాఖ ఆయా గణాంకాలను సేకరించింది.గతేడాది ఆగస్టులో 5,089 ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి విద్యాశాఖ నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. అయితే ఆ ఖాళీల సంఖ్యను పెంచి 'మెగా డీఎస్సీ' చేపట్టాలని ప్రస్తుత ప్రభుత్వం నిర్ణయించింది. అందుకే పాత నోటిఫికేషన్కు సుమారు మరో 5 వేల ఖాళీలను కలిపి అనుబంధ నోటిఫికేషన్ ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. లోక్సభ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చేలోపు అనుబంధ నోటిఫికేషన్ జారీ చేయాలని భావిస్తున్నారు. ప్రత్యేక అవసరాల పిల్లల(CWSN)కు బోధించేందుకు దాదాపు 1,500 స్పెషల్ ఎడ్యుకేటర్ పోస్టులను కూడా భర్తీ చేయాలని అనుకుంటున్నారు. ముఖ్యమంత్రి వద్ద మరోసారి చర్చించి తుది ఆమోదం పొందాల్సి ఉందని.. అంతా సిద్ధం చేసి ఉంచామని విద్యాశాఖ వర్గాలు చెబుతున్నాయి. ఈ ఏడాది అత్యధికంగా హైదరాబాద్లో 370 మంది టీచర్లు రిటైర్ కానున్నారు. మేడ్చల్లో 260, ఖమ్మం 240, రంగారెడ్డి 210, సంగారెడ్డి 200, నిజామాబాద్లో 190 మంది ఉన్నారు. అతి తక్కువగా నారాయణపేటలో 40 మంది రిటైర్ కానున్నారు. మంజూరైన ఉపాధ్యాయ పోస్టులు 1.22 లక్షలు కాగా... ప్రస్తుతం 1.03 లక్షల మంది పనిచేస్తున్నారు. పనిచేస్తున్న వారిలో ఈ సంవత్సరం 3.7 శాతం మంది రిటైర్ కానున్నారు. మార్చి నెలాఖరులో 360 మంది పదవీ విరమణ చేయనుండగా.. జూన్లో అత్యధికంగా 700 మంది విశ్రాంత ఉపాధ్యాయులుగా మారనున్నారు.

# కాంగ్రెస్ సర్కార్ శ్వేత పత్రాలను విడుదల

✍ జయభేరి, హైదరాబాద్, జనవరి 24 :

రాష్ట్రాన్ని పదేళ్లు సుదీర్ఘంగా పాలించిన కల్వకుంట్ల చంద్రశేఖర్రావు రాష్ట్రాన్ని రూ.6 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టారని కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ సర్కార్ ఆరోపిస్తోంది. ఈమేరకు శ్వేత పత్రాలను విడుదల చేస్తోంది. రాష్ట్ర ఆర్థిక, విద్యుత్ పరిస్థితిపై ఇప్పటికే శ్వేత పత్రాలు విడుదల చేసింది. ఇక ఎన్నికల సమయంలో కుంగిన కేసీఆర్ మానస పుత్రిక కాళేశ్వరం ప్రాజెక్టుపై విజిలెన్స్ విచారణకు ఆదేశించింది రేవత్ సర్కార్. ఇటీవలే రాష్ట్రవ్యాప్తంగా కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన రికార్డులను స్వాధీనం చేసుకుంది.అహంకారపూరిత వ్యవహారంతో అధికారం కోల్పోయింది బీఆర్ఎస్. ఒకవైపు రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయడం, ఉద్యోగులకు సకాలంలో వేతనాలు చెల్లించకపోవడం, ఇంకోవైపు ఉద్యోగాల భర్తీలో అలసత్వం, ప్రశ్నపత్రాల లీకేజీ ఇలా చెప్పుకుంటూ పోతే కేసీఆర్ ఓటమిని అనేక కారణాలు ఉన్నాయి. అయినా తమ తప్పుల కారణంగానే ఓడిపోయామని బీఆర్ఎస్ ఇప్పటికీ అంగీకరించడం లేదు. ఎన్నికల జరిగి రెండ నెలలు కావొస్తున్నా.. కాంగ్రెస్ తప్పుడు హామీలతోనే తాము ఓడిపోయామని అదే అహంకార ధోరణితో బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారు. అంతే కాదు.. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్న కాంగ్రెస్ సర్కార్పై తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నారు. హామీల అమలుకు ఇంకా సమయం ఉన్నా.. మాజీ మంత్రులు కేసీఆర్, హరీశ్రావు, జగదీశ్రెడ్డి, నిరంజన్రెడ్డి, ఎమ్మెల్సీ కవిత రేవంత్ సర్కార్పై ఎదురు దాడి మొదలు పెట్టారు. గ్యారంటీలు ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నిస్తున్నారు.సర్వం తప్పులు చేసి ప్రజలు ఓడించడంతో అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ నేతలు, కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడాన్ని నాయకులు తీవ్రంగా పరిగణిస్తున్నారు. ఈమేరకు మంత్రులు సీఎంకు విన్నవిస్తున్నారు. బీఆర్ఎస్కు చెక్ పెట్టాలని కోరారు. దీంతో రేవంత్ సర్కార్ ఆ పని మొదలు పెట్టింది. రూ.80 వేల కోట్ల ప్రజాధనం వెచ్చించి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు దెబ్బతినడంపై విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. ఇప్పటికే రంగంలోకి దిగిన విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు విచారణ మొదలు పెట్టారు.కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.3,200 కోట్లు దుర్వినియోగం అయినట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఈమేరకు విజిలెన్స అండ్ ఎన్ఫోర్సమెంట్ అధికారులు నివేదిక సిద్ధంచేస్తున్నారు. వారం పది రోజుల్లో దీనిని ప్రభుత్వానికి సమర్పించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నివేదిక ఆధారంగా గత ప్రభుత్వంలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ బాధ్యతలు చూసిన అధికారులు, మంత్రులతోపాటు, మాజీ సీఎం కేసీఆర్పై చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో బీఆర్ఎస్ నేతల దూకుడుకు చెక్ పెట్టవచ్చని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది.

# అధికారుల సమన్వయంతో పనిచేయాలి

- మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్, జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి
- అన్ని శాఖల సమన్వయంతో మేడ్చల్ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేలా కృషి చేయాలి

**జయభేరి, జనవరి 23 :**

మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా పరిషత్ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి, కలెక్టర్ గౌతమ్ లు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా పరిషత్ సమావేశంలో జిల్లా కలెక్టర్ గౌతమ్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ఉందన్నారు. అధికారుల కృషి, ప్రజాప్రతినిధుల సమన్వయంతో అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందుతోందని తెలిపారు. జిల్లాను మరింత అభివృద్ధి చేసేందుకు ఇదే తరహాలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ శాఖ, జిల్లా పంచాయతీ శాఖ, జిల్లా ఉద్యానవన శాఖ, పశుసంవర్ధక శాఖ, వైద్య, ఆరోగ్య శాఖ, జిల్లా సంక్షేమ శాఖ, మహిళా, శిశు సంక్షేమ శాఖ,లు చేపడుతున్న కార్యక్రమాలు, వివిధ అంశాలపై సంబంధిత అధికారులు సమావేశంలో ప్రజాప్రతినిధులకు స్పష్టంగా వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టారని వాటిని ప్రజలకు చేరేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో పలువురు జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, ఇతర సభ్యులు కొన్ని సమస్యలను లేవనెత్తగా కలెక్టర్ గౌతమ్ వారికి అవసరమైన వివరాలు, సమాచారాన్ని అందించారు. అదేవిధంగా ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.





అలాగే జిల్లా వ్యాప్తంగా ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు లేకుండా అందరి సమన్వయంతో జిల్లాను అన్ని రంగాల్లో ముందుంచేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తున్నామని వివరించారు.
ఇక జిల్లా అధికారుల పనితీరుపై కలెక్టర్ ప్రశంసల జల్లు కురిపించారు. అధికారులు ఎంతో బాగా తమ విధులు నిర్వహిస్తున్నారని ఇదే స్ఫూర్తితో మరింత బాగా పని చేయాలన్నారు. అలాగే జిల్లాలో గ్రామపంచాయతీల్లో ఆయా బిల్లుల వసూళ్ళు సక్రమంగా జరగడంలేదని ఈ విషయంలో అవసరమైన సమీక్ష సమావేశాలు నిర్వహించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ గౌతమ్ వివరించారు. వీటికి సంబంధించి ఇబ్బందులను వెంటనే పరిష్కరిస్తామన్నారు. దీంతో పాటు ట్యాక్సులు తప్పకుండా వసూలు చేయాలని... ట్యాక్సులు సరిగ్గా వసూలు చేసినట్లయితేనే అభివృద్ధి పనులు చేసుకునేందుకు ఆస్కారముంటుందని ఈవిషయాన్ని అధికారులు దృష్టిలో పెట్టుకోవాలని కలెక్టర్ గౌతమ్ సూచించారు. మేడ్చల్ నియోజకవర్గంలోని డబుల్ బెడ్ రూమ్ లకు సంబంధించి ప్రభుత్వ పాలసీ ప్రకారం ఉందని... ఈ విషయంలో ప్రభుత్వానికి అవసరమైన నివేదికలు అందచేస్తామని వారి సూచనల మేరకు నడుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం ఉన్న వాటిలో చాలా వరకు అలాట్మెంట్ జరిగిందని.. వాటిలో తప్పులున్నాయని తెలిపారని ఈ విషయంలో ఎక్కడైనా తప్పులు ఉన్నాయా ? లేదా ? అనే వివరాలను తెలుసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ గౌతమ్ సమావేశంలో స్పష్టం చేశారు. అలాగే ఇంకా నిర్మాణం పూర్తి కాని వాటిని పూర్తి చేసి అర్హులకు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. కాగా మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా పరిషత్ సర్వసభ్య మొట్టమొదటి సారిగా హాజరైన జిల్లా కలెక్టర్ గౌతమ్ ను జిల్లా పరిషత్ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ వెంకటేశ్, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, ప్రజాప్రతినిధులు, ఎంపీపీలు, శాలువ, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు

- సుభాష్ చంద్రబోస్ అడుగు జాడల్లో అందరూ నడుచుకోవాలి - కాంగ్రెస్ నేతలు

**జయభేరి, జనవరి 23 :**

మేడ్చల్ జిల్లా తుంకుంట మున్సిపల్ పరిధిలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 126వ జయంతిని ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని పోతాయిపల్లి లో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి తిగుళ్ల మురళి గౌడ్, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి తిగుళ్ల దర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమనికి పలువురు నేతలు హాజరై సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్య సంగ్రామంలో బ్రిటిష్ వారిని గడ గడ లాడించిన నాయకులు సుభాష్ చంద్రబోస్ అని ఈ సందర్భంగా పలువురు నేతలు కొనియాడారు. సుభాష్ చంద్రబోస్ అడుగుజాడల్లో అందరూ నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గూడూరు మోహన్ రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షులు పెండం లక్ష్మీనారాయణ, మున్సిపల్ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ చిర్ర బోయిన రాంచందర్ యాదవ్, మున్సిపల్ పరిధిలోని 1 వ వార్డు కాంగ్రెస్ అధ్యక్షులు రాజ్ పుత్ భరత్ సింగ్, 15 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతల బల్వంత్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.



## నేడు మేడ్చల్ లో ఎమ్మెల్యే మల్లారెడ్డి పర్యటన

- మేడ్చల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద యాదవ్

**జయభేరి, మేడ్చల్ :**

నేడు గురువారం మేడ్చల్ మండలంలోని పలు గ్రామాలలో మాజీమంత్రి ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పర్యటించనున్నారని మేడ్చల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా దయానంద యాదవ్ మాట్లాడుతూ.. మేడ్చల్ మండలంలోని శ్రీరంగవరం గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనం, ప్రారంభోత్సవం లింగాపూర్ గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనం, అంగన్వాడి భవనం, అంబేద్కర్ విగ్రహం ప్రారంభోత్సవం, బర్మాజీ గూడ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ప్రారంభోత్సవం వంటి కార్యక్రమాలలో ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొన్నరని వివరించారు. ఇట్టి కార్యక్రమాని ప్రజా ప్రతినిధులు నాయకులు అధిక సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలని దయానంద కోరారు.



## నేతాజీ జయంతి వేడుకల్లో పాల్గొన్న కేసీఆర్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్

**జయభేరి, జనవరి 23:**

స్వాతంత్ర్య సమర యోధుడు, నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి వేడుకలను మేడ్చల్ జిల్లా శామిర్ పేట్ లో ఘనంగా నిర్వహించారు. కేసీఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు మహ్మద్ అఫ్జల్ ఖాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు నేతలు హాజరై నేతాజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అఫ్జల్ ఖాన్ మాట్లాడుతు జయంతి ఒక్కటే, వర్ధంతి లేని అమరుడు సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. తెల్ల దొరలను తరిమి కొట్టడానికి ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపించి ఆంగ్లేయులతో పోరాటం చేసి వారిని గుబులు పుట్టించిన యోధులని కొనియాడారు. ఆయన ఆశయాలు నేటి తరం యువత పాటించి దేశం ఔన్నత్యాన్ని చాటి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ అఫ్జల్ ఖాన్ తో పాటుగులారి బాల్ రాజ్, పి నర్సింహా రెడ్డి, మహ్మద్ నిసార్ అహ్మద్ ఖాన్, సాఖిబ్ తదితరులు పాల్గొన్నారు.



## కన్యకాపరమేశ్వరి ఆలయం లో నేతాజీ చిత్రపటానికి పూలమాల

**జయభేరి, నల్గొండ :**

ఆజాద్ హింద్ ఫౌజ్ నేత నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా దేవరకొండ లోని కన్యకాపరమేశ్వరి ఆలయం లో నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. అనంతరం పండ్ల పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జోన్ చైర్మన్లు నీల సంజీవ కుమార్, ఆలంపల్లి పద్మ, వాసవి క్లబ్ అధ్యక్ష కార్యదర్శు కోశాధికారులు నీలా బిక్షమయ్య, అతుకూరి అంజనేయులు, కండే సత్యం, వాసవి వనిత క్లబ్ గ్రేటర్ అధ్యక్షురాలు తొనుకునూరు విజయ, కార్యదర్శి మంచి కంటి పద్మ, కోశాధికారి కుంచకూరి శిరీష, ఇంటర్నేషనల్ క్లబ్ నెంబర్ గోవిందు కొండయ్య, వాసవి వనిత క్లబ్ మాజీ కోశాధికారి నాళ్ల విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



శ్రీశ్రీశ్రీ భ్రమరాంబా సమేత మల్లికార్జున దేవాలయము శివాలయం గీతా మందిరం నందీశ్వర్ నగర్ నందు దేవరకొండ శివదీక్ష మాలా దారణ మహోత్సవం. తేదీ 20/1/ 2024 శనివారం నుండి 28/1/2024 ఆదివారం వరకు మాలధారణ జరుగును. శివ దీక్ష మాలలు వేయబడును. గురు స్వామి సురభి కృష్ణమూర్తి ఒక ప్రకటనలో తెలియజేసినారు.

**జయభేరి, దేవరకొండ**

## గ్రామాలకు ఏ అభివృద్ధి కావాలన్నా బెల్టు షాపులు మూసివేయాల్సిందే

- కుండ బద్దలు కొట్టి చెప్పిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**జయభేరి, మునుగోడు:**

మునుగోడు మండలం ఊకొండి గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన,, అనంతరం 16 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి... ఈ సందర్భంగా మీ గ్రామాలకు ఏ అభివృద్ధి కావాలన్నా రావాలన్నా బెల్టు షాపులు మూసివేయాల్సిందేనని కరాకండిగా కుండ బద్దలు కొట్టి చెప్పారు.ఎన్నికల సమయంలో ఎందరో మహిళా తల్లులు కోరిన మాట ప్రకారమే ఈ బెల్ట్ షాపుల మూసివేత నిర్ణయమన్నారు...ఉకొండి గ్రామంలో తన ఐదుగురు కుమారులు తాగుడుకు బానిసలయ్యారని కన్నీరు మున్నీరుగా విలపించింది బుచ్చమ్మ అనే వృద్ధ మహిళ... వెంటనే స్పందించి అక్కడికక్కడే గ్రామస్తులు మహిళలతో బెల్ట్ షాపులు మూసివేయాలని ప్రతిజ్ఞ చేయించారు.

## ఇద్దరు దొంగలు అరెస్టు

**జయభేరి, రంగారెడ్డి**


రాచకొండ కమిషనరేట్ మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరిని పోలీసులు అరెస్టు చేసారు. జల్సాలకు అలవాటు పడి తాళం వేసిన ఇండ్లను టార్గెట్ చేస్తూ షేక్ అమీర్, షేక్ ఫెరోజ్, ఆమీర్ అనే ముగ్గురు నిందితులు దొంగతనాలకు పాల్పడుతున్నారు. వీరిలో ఇద్దరిని అరెస్టు చేయగా ఒకరు పరారీలో ఉన్నారు. ఈనెల 13వ తారీఖున మీర్పేట్ పరిధిలో జరిగిన దొంగతనం కేసులో వీరిని అరెస్టు చేశారు. వీరి నుండి 6,80,000 నగదును రికవరీ చేశారు. గతంలో వీరి పైన సుమారుగా 20 కి పైగా కేసును నమోదు అయ్యాయని పోలీసులు తెలిపారు. వీరిపైన తెలంగాణతోపాటు మహారాష్ట్రలోనూ పలు కేసులు నమోదు అయ్యాయని సమాచారం.

## అండర్ 14 ఖోఖో పోటీలకు ఎంపికైన విద్యార్థిని కి అభినందన

**జయభేరి, జనవరి 24 :**




మేడ్చల్ జిల్లా తూముకుంట లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న జి సాయి అనే విద్యార్థిని జాతీయ స్థాయిలో జరిగే అండర్ 14 ఖో ఖో పోటీలకు ఎంపిక అయింది. ఈ సందర్భంగా విద్యార్థిని స్థానిక వార్డు కౌన్సిలర్ బి.రాజు యాదవ్ మరియు పాఠశాల సిబ్బందిని అభినందించారు. అదేవిధంగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలలో క్రీడలను ప్రారంభించి విజేత అయిన జట్టుకు బహుమతులు అందజేయడానికి గాను 5000 రూపాయలను అందచేశారు. విద్యార్థులు చదువు తో పాటు ఆటపాటల్లో రాణించాలని ఈ సందర్భంగా కౌన్సిలర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీమతి మేరీ, నాగ శారద, అన్నపూర్ణ, వనజ, రజిని, తిరుమలేష్, వరలక్ష్మి, అమినా, శ్రీదేవి, పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయురాలు శ్వేత తదితరులు పాల్గొన్నారు.



## ప్రతిఒక్కరు రోడ్డు నిబంధన పాటించాలి

- రహదారి భద్రతపై స్ఫూర్తి జూనియర్ కళాశాలలో అవగాహన సదస్సు

**జయభేరి, మేడ్చల్ :**

వాహనం నడిపించే ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలను పాటించాలని విశ్రాంత రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ అధికారి విజయ్ పాల్ రెడ్డి అన్నారు. రక్షణ రోడ్ సేఫ్టీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రహదారి భద్రతపై బుధవారం మేడ్చల్ పట్టణంలోని స్ఫూర్తి జూనియర్ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన తర్వాత డ్రైవింగ్ లైసెన్స్ పొందిన వారు మాత్రమే వాహనాలను నడపాలని అన్నారు. బైక్ నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి, ట్రాఫిక్ రూల్స్ పాటించాలి ఎదుటి గా వచ్చే వాహనాలను గమనిస్తూ డ్రైవింగ్ చేయాలని సూచించారు. ప్రముఖ రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధుల కుమారులు నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వల్ల అనేకమంది ప్రాణాలు పోగొట్టుకొని వాళ్ల తల్లి దండ్రులు, కుటుంబాలు వెలకట్టలేని బాధను అనుభవించవలసి వచ్చింది.
బైక్ పైన త్రిబుల్ రైడింగ్ చేయకూడదని హెల్మెట్ ధరించాలి డ్రైవింగ్ లైసెన్స్ లేనిది డ్రైవింగ్ చేయకూడదని స్పీడ్ డ్రైవింగ్ చేయకూడదని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా డ్రైవింగ్ నిర్లక్ష్యం వల్లనే రూల్స్ పాటించకపోవడం వలన జరుగుతున్నాయని అన్నారు. అనంతరం రిటైర్డ్ ప్రిన్సిపాల్, రక్షణ రోడ్ సేఫ్టీ ఫౌండేషన్ కోఆర్డినేటర్ ముఖ్య వక్త డాక్టర్ నీలం సంపత్ మాట్లాడుతూ చాలామంది రోడ్డు నిబంధనలు పాటించకుండా వాహనాలు తోనే ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందిన వారి కుటుంబాలు అనుభవిస్తాయని అన్నారు. విద్యార్థులు తాము లైసెన్సు లేకుండా వాహనాల నడిపోద్దని దాని ద్వారా తీరని నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్య సభ్యులు కమలాకర్ రెడ్డి, దేవరాజ్, గణేష్, సత్యనారాయణ, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





jayabheridaily.com
ప్రభాత జయభేరి



# మైనర్ పిల్లలు డ్రైవింగ్ చేస్తే వారి తల్లీ తండ్రులు శిక్ష అర్హులు

- ఇల్లందు డిఎస్ పి రమణ మూర్తి

**జయభేరి, టేకులపల్లి :**

టేకులపల్లి మండల ప్రజలకు బుధవారం ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు ఇల్లందు డిఎస్పి రమణమూర్తి ఆధ్వర్యంలో టేకులపల్లి ఎస్సై రమణారెడ్డి పర్యవేక్షణ లో ద్విచక్ర వాహనా దారులను, ఇతర వాహనాలను తనిఖీ చేసి సరైన పత్రాలను లేని వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి వాహన తనిఖీలను ఉద్దేశించి ఇల్లందు డిఎస్పి రమణమూర్తి మాట్లాడుతూ ఎవరైనా మైనర్ పిల్లలతో వాహనాలు నడుపుతే వారి యొక్క తల్లిదండ్రులపై శిక్షించడం జరుగుతుందని రోడ్డుపై ఇరువైపులా వాహనాలు నిలిపినచో రోడ్డు పై ఏదైనా ప్రమాదం జరిగిన పార్కింగ్ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు. ఈ వెహికల్ చెకింగ్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి




**జయభేరి, ఇల్లందు :**

తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల నందు జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని న్యాయ చైతన్య సదస్సు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు. ఈ యొక్క కార్యక్రమానికి ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి ముఖ్య అతిధుల హాజరై అనంతరం వారు మాట్లాడుతూ బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉచిత నిర్బంధ విద్య పెంపొందించుకోవాలని చిన్న వయసులో బాల్యవివాహాలు గురికాకుండా చూసుకోవాలని. అదే విధంగా మీరు విద్యను అభ్యసించే చోట ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించిన, మీరు ప్రయాణం చేసే టప్పుడు అపరిచిత వ్యక్తుల వల్ల అప్రమత్తంగా ఉండాలని, రాజ్యాంగం కల్పించిన బాలిక హక్కులను సద్వినియోగం చేసుకొని, వినియోగించుకోవాలని చెడు మార్గాలకు దూరంగా ఉండాలని ఈ సందర్భంగా వారు తెలిపినారు. ఈ యొక్క కార్యక్రమాలు జడ్జితో పాటు ఇల్లందు బార్ ప్రెసిడెంట్ మామిడి సత్య ప్రకాష్, జాయింట్ సెక్రటరీ కీర్తి కార్తిక్, ట్రెజరర్ కాంపల్లి ఉమామహేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపల్, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని లు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



**డిండి మండలం గొనబోయినపల్లిలో పుట్టినరోజు వేడుక లో పాల్గొన్న నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో డిండి జడ్పిటిసి సలహాదారులు మాధవరం జనార్ధన్ రావు, డిండి మాజీ జెడ్పిటిసి రాఘవ చారి, దేవరకొండ మాజీ మార్కెట్ డైరెక్టర్ బాలు నాయక్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.**

**జయభేరి, నల్గొండ**

# కాంగ్రెస్ నేతలపై బీఆర్ఎస్ పిర్యాదు

**జయభేరి, హైదరాబాద్**

జూబ్లీహిల్స్ నియోజకవర్గం మరోసారి బిఆర్ఎస్, కాంగ్రెస్. నాయకుల మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. రానున్న రిపబ్లిక్ డే సందర్భంగా.. రహమత్ నగర్ ఎస్పిఆర్ హిల్స్లోని దళిత స్టడీ సర్కిల్ ముందు ఉన్న బి ఆర్ ఎస్ జెండాకు కాంగ్రెస్ జెండా కలర్ వేశారని వివాదం రేగింది. బోరబండ పోలీస్ స్టేషన్లో టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకులపై ఫిర్యాదు చేసారు.

# హరీష్ రావు ను బ్లాక్ మెయిల్ చేస్తున్నారు

**జయభేరి, సిద్దిపేట**



సిద్దిపేటలో మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు హాట్ కామెంట్స్ చేసారు. కేసీఆర్ కుటుంబంలో మెదక్ ఎంపీ సీటు కోసం గొడవలు జరుగుతున్నాయి. మెదక్ ఎంపీ సీటు కోసం కవిత పట్టుబడుతుందని అన్నారు. అందుకే హరీష్ రావు ను బ్లాక్ మెయిల్ చేస్తున్నారు. హరీష్ రావు అనుమతితోనే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సీఎం రేవంత్ ని కలిశారు. మెదక్ జిల్లా బీఆర్ఎస్ S ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరుతున్నారని అయన వెల్లడించారు. వాళ్ళతో కాసేపటి క్రితం బలవంతంగా ప్రెస్ మీట్ పెట్టించారని అన్నారు.

# పేద ప్రజల కోసం పనిచేసిన నేత చంద్రన్న

**జయభేరి, నల్గొండ :**



దేవరకొండ పట్టణంలో మాజీ సర్పంచ్ హన్మంత్ చంద్రన్న 19వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... చంద్రన్న ఆశయ సాధనకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం పనిచేసిన నేత చంద్రన్న అని ఆయన కొనియాడారు. ప్రజా ప్రతినిధులకు ఆదర్శంగా ఉన్న నాయకుడు హన్మంత్ చంద్రన్న అని ఆయన తెలిపారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హన్మంత్ వెంకటేష్ గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వాడిత్య రమేష్, జడ్పీటీసీ మారుపాకుల అరుణసురేష్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు TVN రెడ్డి, ముత్యాల సర్వయ్య, స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు NVT, హన్మంత్ శ్రీనివాస్ గౌడ్, హన్మంత్ సాయి, ముడవత్ జయప్రకాష్ నారాయణ, రాఘవ చారి, బోయపల్లి రాములు గౌడ్, బాబా, బురన్, సంజీవ, హరికృష్ణ, బుచ్చయ్య, హరిదాస్, కాంగ్రెస్ నాయకులు వున్న వెంకటేశ్వర్లు, పొన్నబోయిన సైదులు, శ్రీశేలం యాదవ్, చిత్రం ప్రదీప్, గెలవయ్య తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు చాలా అవసరం

**జయభేరి, నల్గొండ :**



దేవరకొండ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నందు ప్రతి సంవత్సరం జరుగుతున్న స్పోర్ట్స్ మీట్ లో భాగంగా ముఖ్య అతిథులుగా RDO B శ్రీరాములు, దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు NVT పాల్గొనడం జరిగింది. వారిని స్కూల్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ రాజ్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ నవీన్, యజమాన్యం సిబ్బంది విద్యార్థులతో కలిసి స్వాగతం పలుకుతూ శాల్వాలతో సత్కరించి.. బొకేలు అందజేయడం జరిగినది. అనంతరం వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు చాలా అవసరమని శారీరికంగాను మానసికంగానూ దృఢంగా ఉండాలంటే క్రీడలు చాలా అవసరమని, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ వారు ప్రతి సంవత్సరం ఇలా క్రీడలు నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయమని, రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో విద్యార్థులు అభివృద్ధి చెందాలని, క్రీడల్లో సమాజ సేవలోకూడా ముందుంటున్న కృష్ణవేణి టాలెంట్ స్కూల్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో RDO ఆఫీస్ ముబీన్, అయుబ్, సైదులు, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ అన్వర్, కవిత, స్కూల్ సిబ్బంది ,క్రీడాకారులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



# ఇండస్ట్రీయల్ క్లస్టర్స్ పెంచుతాము

- సూక్ష్మ, లఘు, మధ్య తరహా పరిశ్రమలను ప్రొత్సహిస్తాం
- యువ పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తాము
- సంపద సృష్టించే రంగాల్లో అందరిని భాగస్వాములు చేస్తాం
- వెండర్స్ డెవలప్ మెంట్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క



**జయభేరి, హైదరాబాద్**

కాంగ్రెస్ ప్రభుత్వం..ఇందిరమ్మ రాజ్యంలో సూక్ష, మధ్య, చిన్నతరహా పరిశ్రమలను ప్రోత్సహిస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్ ప్రైజెస్ డెవలప్ మెంట్ అండ్ ఫెసిలిటేషన్ ఆధ్వర్యంలో ఈ రోజు టూరిజం ప్లాజాలో నిర్వహించిన వెండర్స్ డెవలప్మెంట్ కార్యాక్రమానికి ఉప ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. దేశ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలకు ఊతమిచ్చేలా ఉత్పత్తి రంగమైన వ్యవసాయం నుంచి పారిశ్రామిక రంగం దిశగా గత ప్రభుత్వ పెద్దలు ప్రణాళిలు రచించి.. అందుకు అనుగుణంగా వ్యవస్థలను ఏర్పాటు చేశారని అన్నారు. నాడు వేసిన బలమైన పునాదులపై నేడు దేశం పురోగమిస్తోందని ఉప ముఖ్యమంత్రి చెప్పారు.

ఉత్పత్తి రంగం, పంచవర్ష ప్రణాలికలు, మిశ్రమ ఆర్థిక వ్యవస్థలే సువిశాలమైన భారతదేశ ఆర్థిక పురోగతిలో కీలకపాత్ర పోషిస్తున్నాయని, ఆర్థిక సరలీకరణ, ప్రపంచీకరణ నేపథ్యంలో దేశంలోకి అడుగు పెట్టిన బహుళ జాతి సంస్థలు మైక్రో, స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ ను మింగేశాయని అన్నారు. సంపద మొత్తం ఒకేచోట పోగుపడ్డం ప్రజాస్వామ్యానికి, సమాజానికి ఏ మాంత్రం మంచిది కాదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మైక్రో, స్మాల్ స్కేల్ ఇండస్ట్రీలకు కాంగ్రెస్ నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తుందని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. ఉద్యోగ, ఉపాధి కల్పన, సమానత్వం, సామాజిక న్యాయం, వృద్ధిరేటు పెరగడానికి సూక్ష్మ, లఘు, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటు అత్యంత ఆవశ్యకమని ఆయన స్పష్టం చేశారు.

మల్టీ నేషనల్ కంపెనీల వల్ల సామాజిక న్యాయం, సమానత్వం, ఉద్యోగఉపాధి కల్పన అనేవి భూతద్దం పెట్టి వెతికి చూసినా కనిపించవని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. బహుళజాతి సంస్థలతో అభివృద్ధి సాధ్యం అన్నది గోబెల్స్ ప్రచారం మాత్రమేననే అభిప్రాయాన్ని ఆయన వ్యక్తంచేశారు. ఇండస్ట్రియల్ క్లస్టర్స్ ను పెంచుతామని, ప్రభుత్వ పరంగా ప్రోత్సహకాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఇండస్ట్రియల్ క్లస్టర్స్ పెంచి యువ పారిశ్రామికవేత్తలకు ఆర్థికంగా, మేధోపరంగా సహకారం అందిస్తే పెద్ద ఎత్తున ఉద్యోగఉపాధి కల్పన జరుగుతుందని అన్నారు. దీనివల్ల దేశ వృద్ధిరేటు పెరుగుతుందని అన్నారు. వనరులు సమానంగా పంచి, సంపద సృష్టించే రంగాల్లో అందరిని భాగస్వాములు చేయడంతోనే సమసమాజ స్థాపన జరుగుతుందని తేల్చి చెప్పారు. సంపద సృష్టించే రంగాల్లో అందరిని భాగస్వామ్యం చేయకపోతే దేశంలో అసమానతలు పెరుగుతాయన్నారు.

ఇది సమాజానికి, ప్రజాస్వామ్యానికి ఏ మాత్రం మంచిది కాదన్నారు. ఎస్సీ, ఎస్టీ యువ పారిశ్రామికవేత్తలకు, సూక్ష్మ, లఘు, మధ్య తరహా పరిశ్రమలకు మరిన్ని రాయితీలు, ప్రోత్సాహకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. కార్యక్రమం ఆనంతరం అక్కడ వివిద కంపెనీలు ఏర్పాటు చేసిన స్టాల్స్ను ఆయన ప్రారంభించి పరిశీలించారు. కార్యక్రమంలో ఆడిషనల్ డెవలప్మెంట్ కమిషనర్ డి. చంద్రశేఖర్, ఎఫ్ఈటిఏస్ఐఏ అధ్యక్షులు ఎ. భాస్కర్రెడ్డి, పార్థసారథి, జి.ఎ శ్రీనివాస్ మూర్తి, దీపక్కుమార్ శ్రీవాస్తవ, వి శ్రీనివాస్ రావు, ఎస్ఎంవి నానాజీ, ఎ.వి మురళీకృష్ణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# బాలింతలకు పౌష్టికాహారం అందించాలి

**జయభేరి, ఇల్లందు :**

మొండితోగు అంగన్వాడీ సెంటర్ న్యూ ట్రీ గార్డెన్ ద్వారా అంగన్వాడీ పిల్లలకు, గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారం ఇవ్వాలని ఉద్దేశంతో మండల స్పెషల్ ఆఫీసర్ జినుగు మరియన్న, ఐ సి డి ఎస్ పి ఓ లక్ష్మి ప్రసన్న, ఎం పి డి ఓ బాలరాజు, ఎం పి ఓ చిరంజీవి , సూపర్వైజర్ కొమరమ్మ దిశ నిర్ధేశం తో అంగన్వాడీ టీచర్ తాటి ఆదేమ్మ, పంచాయతీ కార్యదర్శి మొజేస్ కుమార్ ప్రత్యేక పర్యవేక్షణ లో న్యూ ట్రీ గార్డెన్ లోని టమాటా, వంకాయ, దోసకాయ, మునగ, గోంగూర, తోట కూర, పాలకుర, దొండ కాయ, బచ్చలి, బెండకాయ, పచ్చిమిర్చి, తులసి, రాణపాల, కలబంద మొక్కలను పండించడం జరిగింది. అంగన్వాడీ లబ్ధిదారులు గ్రామ పంచాయతీ మొక్కలను చూసి ప్రశంసించడం జరిగింది.

# ఘనంగా రవిచంద్ర జన్మదిన వేడుకలు



**జయభేరి, ఇల్లందు :**

పట్టణ బి అర్ఎ స్ కార్యాలయం తెలంగాణ భవన్ లో తెలంగాణ రాజ్యసభ సభ్యులు గాయత్రి గ్రానైట్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత అయిన వద్దిరాజు రవిచంద్ర జన్మదిన వేడుకలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్టీ నాయకులు ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ ఆదేశం మేరకు వద్దిరాజు జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమములో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాస శ్రీనివాసరావు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మేకల మల్లేష్, రమేష్, కోటగిరి రాజు, భరత్, మునాఫ్, యశ్వంత్, మురదలి బాబా, చరణ్, గోపి, భాస్కర్, సురేందర్, అస్లం, అరుణ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అక్షరాభ్యాసం



**జయభేరి, టేకులపల్లి :**

ముత్యాలంపాడు క్రాస్ రోడ్ పంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో బుధవారం అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గర్భిణీలు, తల్లులు, గ్రామ పెద్దల సమక్షంలో మండల పరిషత్ ప్రధానోపాధ్యాయురాలు మోతుకూరి పద్మ, అంగన్వాడి టీచర్ వై పద్మావతి చేతుల మీదుగా చిన్నారులకు అక్షరాలు దిద్దించారు. అనంతరం తల్లి బిడ్డల ఆరోగ్యం సంరక్షణ గురించి తీసుకోవాల్సిన పోషకాహారం గురించి తల్లులు గర్భిణీలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాలోత్ సురేందర్ నాయక్, ఉపసర్పంచ్ చేతుల భద్రయ్య, కార్యదర్శి పి శ్వేత, ఆయా లోకేశ్వరి, తల్లులు, గర్భిణులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో బైకిస్టు మృతి

**జయభేరి, రంగారెడ్డి**

శంషాబాద్ లో రోడ్డు ప్రమాదం జరిగింది. కొత్వాల్ గూడ సర్వీస్ రోడ్డు లో మోటర్ సైకిల్ ను టిప్పర్ లారీ ఢీ కొట్టింది. ఘటనలో బైకిస్టు టిప్పర్ చక్రాల కింద నలిగిపోయాడు. మృతుడు తిమ్మాపూర్ కు చెందిన రాజ్ కుమార్ గా గుర్తించారు. మితిమీరిన వేగం, నిర్లక్ష్యం టిప్పర్ నడపడంతోనే ప్రమాదం జరిగింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రభుత్వ ముద్రణా కార్యాలయంలో అగ్ని ప్రమాదం

**జయభేరి, హైదరాబాద్**

మింట్ కౌపాండ్ లోని ప్రభుత్వ పాఠ్యపుస్తక ముద్రణా కార్యాలయంలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. తెల్లవారుజామున జరిగిన ఈ అగ్నిప్రమాదంలో పుస్తకాలు ముద్రించే యాత్రలు, పలు పుస్తకాలు అగ్నికి ఆహుతి. అయ్యాయి. కార్యాలయంలో పని చేసే సిబ్బంది గమనించి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది... మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. విద్యుత్ ఘాతం వల్లే ఈ అగ్నిప్రమాదం సంభవించినట్లు అగ్నిమాపక సిబ్బంది వెల్లడించారు. తెల్లవారుజామున జామున ఈ అగ్నిప్రమాదం జరగడంతో... ఉద్యోగులు, కార్మికులు ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు.



# కమల్‌హాసన్ ‘థగ్‌లైఫ్’ ప్రారంభం

అగ్ర నటుడు కమల్‌హాసన్ కథానాయకుడిగా ప్రముఖ దర్శకుడు మణిరత్నం తెరకెక్కిస్తున్న ‘థగ్‌లైఫ్’ చిత్రం బుధవారం చెన్నైలో ప్రారంభమైంది. దాదాపు 36 సంవత్సరాల విరామం తర్వాత ఈ లెజెండ్స్ ఇద్దరూ కలిసి పనిచేయడం విశేషం. వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన ‘నాయకుడు’ (1987) క్లాసిక్ చిత్రంగా నిలిచిపోయింది. దీంతో ‘థగ్ లైఫ్’ సినిమా ప్రకటన రోజు నుంచే సినీ వర్గాల్లో ఆసక్తిని పెంచింది. బుధవారం షూటింగ్ ప్రారంభమైనట్లు చిత్ర బృందం ఓ వీడియోను షేర్ చేసింది. ఈ పాన్ ఇండియా చిత్రంలో దుల్కర్ సల్మాన్, జయం రవి, గౌతం కార్తిక్, జోజు జార్జ్, త్రిష, ఐశ్వర్య లక్ష్మీ ప్రధాన పాత్రలను పోషిస్తున్నారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్: రవి కె చంద్రన్, సంగీతం: ఏ.ఆర్.రెహమాన్, ఎడిటర్: శ్రీకర్ ప్రసాద్, నిర్మాణ సంస్థలు: రాజ్‌కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్, మద్రాస్ టాకీస్, నిర్మాతలు: కమల్‌హాసన్, మణిరత్నం, ఆర్.మహేంద్రన్, శివ అనంత్, రచనదర్శకత్వం: మణిరత్నం.



## డేటింగ్‌లో ఉన్నది నిజమే కానీ.. అతడుకాదు

గత సంవత్సరం వరుస సినిమాలతో తెరపై సందడి చేసినప్పటికీ ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోయింది బాలీవుడ్ హీరోయిన్ కంగనా రనౌత్. ఆ లోటును తీర్చేయడానికి త్వరలో ‘ఎమర్జెన్సీ’ సినిమాతో అభిమానుల ముందుకు వస్తోంది. ఆమె ప్రధాన పాత్రలో నటిస్తూ స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్న చిత్రమే ‘ఎమర్జెన్సీ’. ఇందుకు సంబంధించిన ఓ కొత్త పోస్టర్‌ను సైతం ఆమె సామాజిక మాధ్యమాల వేదికగా పంచుకుంది. ‘భారతదేశంలో చీకటి క్షణాల వెనుక ఉన్న కథను తెలుసుకోండి. చరిత్రలో ఎక్కువ భయపడిన, భయపెట్టిన ప్రధానమంత్రిని జూన్ 14న థియేటర్లలో చూడండి’ అంటూ వ్యాఖ్యల్ని జోడించింది. ఈ సినిమాలో దివంగత ప్రధానమంత్రి ఇందిరా గాంధీ పాత్రలో కనిపించనుంది కంగనా. ఇదిలావుండగా ఆమె తాజాగా చేసిన మరో పోస్ట్ నెట్టింట ఆసక్తికర చర్చకు దారి తీసింది. ఈజ్ మై ట్రిప్ వ్యవస్థాపకుల్లో ఒకరైన నిషాంత్ పిట్టితో తాను రిలేషన్‌లో ఉన్నట్లు వస్తున్న వార్తలపై కంగనా రనౌత్ స్పందించారు. అవన్నీ వదంతులు మాత్రమేనని కొట్టిపారేశారు. ‘దయచేసి అసత్య ప్రచారం చేయకండి. ఇదే నా విన్నపం. నిషాంత్‌కి పెళ్లయింది. ఆయన వైవాహిక జీవితం సంతోషంగా ఉంది. నేను వేరే వ్యక్తితో డేటింగ్‌లో ఉన్నా. సరైన సమయం కోసం ఎదురుచూడండి. దయచేసి మమ్మల్ని ఇబ్బంది పెట్టకండి. ఇద్దరు వ్యక్తులు కలిసి ఫొటోలు దిగినంత మాత్రాన వారి గురించి ఇలా మాట్లాడటం సబబు కాదు. మళ్లీ ఇలా చేయొద్దు’ అని ఆమె కోరారు. ఇటీవల ఆమె ఓ వ్యక్తితో కలిసి ముంబయి వీధుల్లో చక్కర్లు కొట్టారు. ఆ ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. అతను తన హెయిర్‌స్టైలిస్ట్ అని సోషల్ మీడియా వేదికగా తెలిపారు.



## సంజయ్‌లీలా భన్సాలీ ‘లవ్ అండ్ వార్’

బాలీవుడ్‌లో ఎన్నో జనరంజకమైన చిత్రాలను అందించారు అగ్ర దర్శకుడు సంజయ్‌లీలా భన్సాలీ. కథాంశాల్లో వైవిధ్యం, మేకింగ్‌లో భారీతనంతో ఆయన చిత్రాలు ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేస్తుంటాయి. ‘లవ్ అండ్ వార్’ పేరుతో బుధవారం ఆయన కొత్త చిత్రాన్ని ప్రకటించారు. ఈ సినిమాలో రణ్‌భీర్‌కపూర్, అలియాభట్, విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలను పోషించనున్నారు. ముక్కోణపు ప్రేమకథా చిత్రమిదని సమాచారం. సంజయ్‌లీలా భన్సాలీ దర్శకత్వంలో రూపొందిన ‘సావరియా’ చిత్రంలో రణ్‌భీర్‌కపూర్, ‘గంగూభాయి కతియావాడి’లో అలియాభట్ నటించిన విషయం తెలిసిందే. ‘లవ్ అండ్ వార్’ చిత్రాన్ని క్రిస్మస్ కానుకగా విడుదల చేస్తామని చిత్రబృందం పేర్కొంది. ప్రస్తుతం రణ్‌వీర్‌సింగ్ కథానాయకుడిగా సంజయ్‌లీలా భన్సాలీ ‘బైజు బర్వా’ అనే చిత్రాన్ని డైరెక్ట్ చేస్తున్నారు. రణ్‌భీర్‌కపూర్ కథానాయకుడిగా సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో రూపొందిన ‘యానిమల్’ ఇటీవలే విడుదలైన అపూర్వ విజయాన్ని సాధించింది.

## నేనేమైనా చట్టవ్యతిరేక పనులు చేశానా?

టాలీవుడ్ నటి రష్మి గౌతమ్ గురించి పెద్దగా పరిచయం అక్కర్లేదు. జబర్దస్త్ షో ద్వారా యాంకర్‌గా బుల్లితెరకు పరిచయమై ప్రేక్షకుల్లో భారీ క్రేజ్ సంపాదించుకుంది. అంతకు ముందు సినిమాల్లో నటించినా ఈ భామకు పెద్దగా గుర్తింపురాలేదు. ఈ షో ద్వారా వచ్చిన క్రేజ్‌తో బిగ్ స్క్రీన్‌పై అప్పుడప్పుడు మెరుస్తోంది. మరోవైపు సోషల్ మీడియాలో లేటెస్ట్ ఫొటో షూట్స్‌తో అభిమానులను అలరిస్తూ ఉంటుంది. ఇదిలావుంటే రష్మి తాజాగా ఓ నెటిజన్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవంపై ఆనందం వ్యక్తం చేస్తూ రష్మి ఇటీవల ఒక పోస్ట్ చేసింది. అయితే ఈ పోస్ట్‌పై నెటిజన్ రిప్లయ్ ఇస్తూ.. కాషాయపు రంగు చీర కట్టి.. అన్నీ చెడ్డ పనులు చేస్తున్నావు. అంటూ కాస్త అసభ్య పదజాలం వాడాడు. దీంతో రష్మికి మండిపోయినట్టుంది. ఆ ట్వీట్‌కు రిప్లై ఇస్తూ గట్టిగా కౌంటర్లు వేసింది. ‘‘నేనేమైనా బిల్లులు కట్టకుండా డబ్బులు ఎగ్గొట్టానా? లేదా నా తల్లి దండ్రుల్ని రోడ్డున వదిలేశానా? నా కుటుంబ బాధ్యతలు తీసుకోలేదా?.. ట్యాక్సులు కట్టలేదా?.. నేనేమైనా అసాంఘిక కార్యకలాపాలు, అకృత్యాలు చేశానా? ఎవరి దగ్గరైనా డబ్బులు లాగేసుకున్నానా? మీ దృష్టిలో అసభ్యకరమైన పనులంటే ఏమిటి? ఈ మధ్య కాలంలో ఇలాంటి మాటలు ఎక్కువగా వింటున్నా. పదే పదే ఈ పదంతో నన్ను టార్గెట్ చేస్తున్నారు.. నా వరకు దేవుడి అందరి వాడు. సనాతన ధర్మంలోని మంచి విషయం అదే అంటూ రష్మి గౌతమ్ గట్టి కౌంటర్ ఇచ్చింది.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com